కర్నూలు | నంద్యాల
వార్త
10 జనవరి 2026 శనివారం పేజీలు 4

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా.. : ఎమ్మెల్యే కోట్ల

డోన్ రూరల్ జనవరి 9 ప్రభాతవార్త : డోన్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని ఓబులాపురం గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఓపెన్ చేశారు అదేవిధంగా అభివృద్ధి లో భాగంగా సిసి రోడ్లకు భూమి పూజ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పింది అంటే చేసి చూపిస్తుందని తెలిపారు అదేవిధంగా డోర్ ప్యాపిలి బేతంచర్ల మండలాల అభివృద్ధి తమ లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రతి అభ్యర్థి విజయం సాధించాలని అందుకు ప్రత్యేకంగా ప్రత్యేక ప్రణాళికలతో ప్రతి టిడిపి నాయకుడు కార్యకర్తలు సైనికుడిగా పనిచేసి విజయం సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

యాగంటి ఆలయ అభివృద్ధిపై..
దేవాదాయశాఖ మంత్రితో.. మంత్రి భేటీ

- : యాగంటిలో మౌలిక సదుపాయాలు కల్పనపై దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి
- : పలు అంశాలను తీసుకొచ్చిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..
- : సానుకూలంగా స్పందించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి..

బనగానపల్లె డిసెంబర్ 9 ప్రభాతవార్త: నంద్యాల జిల్లాలోని ఎర్రమల కొండల్లో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తెలిపారు.. సచివాలయంలోని 2 వ బ్లాక్ లో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీ సీ జనార్థన్ రెడ్డి సమావేశమయ్యారు.. బనగానపల్లె నియోజకవర్గంలోని గొప్ప శైవ ఆధ్యాత్మిక క్షేత్రమైన యాగంటిఆలయానికి, రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే భక్తులకు అన్ని విధాలు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన ఆవశ్యకతపై మంత్రులు ఇరువు చర్చించారు. ఈ సందర్భంగా యాగంటి ఆలయంకు వచ్చే భక్తులకు వసతి సదుపాయం కల్పించేందుకు వసతి భవనాలు నిర్మించాలని ఆనం రామానారాయణ రెడ్డి దృష్టికి మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తీసుకొచ్చారు.. అలాగే ఏడాదికి దాదాపు 5 లక్షల వరకు లడ్డూ ప్రసాదం భక్తులు తీసుకెళ్తున్న క్రమంలో లడ్డూ పోటు భవనం ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే దేవాలయంలో దాదాపు 208 మెట్లు ఉన్న క్రమంలో వృద్ధులు, వికలాంగులు ఎక్కడానికి ఇబ్బంది పడుతున్న క్రమంలో వారికి అనుకూలంగా ఉండేలా ర్యాంప్, లిఫ్ట్ వంటివి ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అలాగే ఆలయంకు పర్వదినాల్లో పెద్ద ఎత్తున భక్తులు వచ్చే క్రమంలో క్యూలైన్లు, భక్తుల కోసం అన్నదాన సత్రాలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను దేవాదాయ శాఖ మంత్రికి వివరించడం జరిగింది. గతేడాది డిసెంబర్ నాటికి యాగంటి ఆలయంలో స్వామి వారి నిధులు రూ. 3.90 కోట్లు ఉండగా, అందులో రూ. 1.5 కోట్లు ఫిక్స్ డ్ డిపాజిట్లు చేయగా, ఇంకా దాదాపు 2.50 కోట్ల నిధులు అందుబాటులో ఉన్న క్రమంలో ఆ నిధులును ఆలయ మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించుకునే వెసులుబాటు కల్పించాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణ రెడ్డిని, ఆర్అండ్బీ శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి కోరారు..ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఆనం రామానారాయణరెడ్డి, దేవాదాయ శాఖ అధికారులతో చర్చించి అందుకనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. యాగంటి ఆలయం కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఉన్న క్రమంలో ఆలయ అభివృద్ధికి తలెత్తుతున్న సమస్యలను సైతం ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తీసుకొచ్చారు. ముఖ్యంగా పురావస్తు శాఖ కఠిన నిబంధనలు ఆలయ అభివృద్ధికి నిరోధకంగా మారుతున్నాయని తెలియజేశారు. ముఖ్యంగా దేవాలయంలో నీరు లీకేజీ అవుతున్నప్పటికీ, పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఉండటం ద్వారా వాటిని నియంత్రించలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవాదాయ శాఖ, కేంద్ర పురావస్తు శాఖ అధికారులు పాల్గొన్నారు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను..
సమన్వయంతో.. విజయవంతం చేయాలి

- : భక్తులకు సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించాలి
- : ఖచ్చితమైన ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్

శ్రీశైలం ప్రాజెక్టు జనవరి 9, ప్రభాతవార్త : శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో ఫిబ్రవరి 8వ తేదీ నుండి జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలంకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా, స్వామిఅమ్మవార్లను సౌకర్యవంతంగా దర్శించుకునేలా ఖచ్చితమైన ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద వితరణ భవన ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా ఎస్పీ సునీల్ శరణ్ తో కలిసి మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, ఆత్మకూరు, దోర్నాల, శ్రీశైలం డీఎస్పీలు విగ్నేష్ అపోవా, నీరజ్, భవిత కుమారి, ట్రస్ట్ బోర్డు సభ్యులు భరద్వాజ శర్మ, అనిల్ కుమార్, గుండ్ల గంగమ్మ, కాశీనాథ్, రేఖ గౌడ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 8 నుంచి మార్చి 18 వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో దేవస్థానం సిబ్బంది, పోలీస్, జిల్లా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.గత సంవత్సరం కంటే ఈ ఏడాది సుమారు 20 శాతం మేర అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అదనపు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. శ్రీశైల పరిసర ప్రాంతాలను 11 జోన్లుగా విభజించి, ప్రతి జోన్‌కు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణతో పాటు పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.క్షేత్ర పరిధిలో పారిశుద్ధ్య పనులు నిరంతరంగా కొనసాగించేలా 24 గంటలు మూడు షిఫ్టులుగా శానిటేషన్ సిబ్బందిని నియమించాలని డీపీఓను ఆదేశించారు. లక్షలాది మంది పాదయాత్ర భక్తులు సుమారు 46 కిలోమీటర్ల దూరం నడిచి వచ్చే మార్గాల్లో..

• వివరాలు 2లో

తడిచెత్త.. పొడిచెత్తను వేరుచేయండి
- పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచండి

నంద్యాల, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధిః నంద్యాల పట్టణంలో మున్సిపల్ అధికారులు తడి చెత్త పొడి చెత్త వేరుచేయాలని ప్రజలకు ఆవగాహన కల్పిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న అదేశాల మేరకు మెప్మా సిఎం ఎం భాస్కర్‌రెడ్డి శానిటరి అధికారి శివప్రసాద్ ఆద్వర్యంలో వార్డుల్లో ర్యాలీ చేస్తు మైకు ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈసందర్భంగా వారు చింతరుగు, నడిగడ్డ ప్రాంతాల్లో ప్రతి సందులో మైకు ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలు ప్రతి ఒక్కరు వారి ఇళ్లవద్ద తడి చెత్త పొడి చెత్త వేరుగా వేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. ఇళ్లల్లో ఉన్నవారు వ్యాపారస్థులు, దుకాణాదారులు మీ వద్ద ఉన్న చెత్తను కాల్వల్లో వేయొద్దన్నారు. కాల్వల్లో చెత్తను వేయడం ద్వారా మురుగు ప్రవాహం జరగక దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. మరికొందరు చెత్తను రోడ్డుపైన ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారని చెత్తను మున్సిపలిసిబ్బందికి కానీ పరిసరాల్లో ఉన్న డస్ట్‌బిన్‌ల్లో వేసి సహకరించాలన్నారు. నంద్యాలలో క్లీన్ అండ్ గ్రీన్‌కు ప్రతిఒక్కరు సహకరించాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే దోమలు వ్యాప్తిచెందడం, పందులు, ఈగలు వాలి అంటురోగాలకు గురవుతారని మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందన్నారు. ఈసందర్భంగా చెత్తను కాల్వల్లో వేయమని ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఇంటి ముందు తడి పొడి చెత్తకు సంబంధించిన స్టిక్కర్లను అంటించారు. ఈకార్యక్రమంలో మెప్మా వార్డు సెక్రెటరీ, ఆశా, ఎఎన్ఎంలు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం కేసుల్లో పట్టుబడిన మద్యం.. ధ్వంసం..!

కోసిగి, జనవరి 9, ప్రభాతవార్త కోసిగి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన అక్రమ మద్యంను ధ్వంసం చేసారు..శుక్రవారం జిల్లా డిప్యూటీ కమీషనర్ శ్రీదేవిఉత్తర్వుల మేరకు అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో కోసిగి ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డితన సిబ్బందితో ఈ అక్రమ మద్యంను టాటాసుమోతో తొక్కించి ధ్వంసం చేసారు.. స్టేషన్ పరిధిలో 32 అక్రమ మద్యం కేసులలోని118.17 లీటర్ల మద్యాన్ని పంచాయతీదారుల సమక్షంలో ధ్వంసం చేయడం జరిగింది..ఈ ధ్వంసం చేసిన మద్యం విలువ సుమారురూ. 66,120ల వరకు ఉంటుందని సిఐ భార్గవరెడ్డి తెలిపారు..

విజయ పాల డైరీ సంస్థపై.. రాజకీయ కక్ష సాధింపు

కర్నూలు అర్బన్ జనవరి 9 ప్రభాతవార్త : కర్నూలు రేంజ్ డీఐజీ కోయా ప్రవీణ్‌ను కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా నేతలు నంద్యాల జిల్లా విజయ పాల డైరీ డైరెక్టర్లు, అధికారులపై అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేస్తున్నారంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా ముఖ్య నేతలు కర్నూలు రేంజ్ డీఐజీ కోయా ప్రవీణ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ పాల డైరీ సంస్థపై రాజకీయ కక్ష సాధింపు చర్యలతో తప్పుడు కేసులు బనాయిస్తూ డైరెక్టర్లు, అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు డీఐజీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ కేసులను తక్షణమే ఉపసంహరించుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. విజయ డైరీపై జరుగుతున్న వేధింపులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, వేలాది పాడి రైతుల జీవనాధారంపై దుష్ప్రభావం చూపుతున్నాయని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై నిష్పక్షపాతంగా విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని డీఐజీ కోయా ప్రవీణ్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక ప్రవచనాలతోనే.. మార్గదర్శనం
- : మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్.

కర్నూలు సీటీ జనవరి9 ప్రభాతవార్త : నేటి పోటీ ప్రపంచంలో తప్పుదారి పడుతున్నటువంటి యువతను సన్మార్గంలోకి తీసుకురావడానికి ఆధ్యాత్మిక ప్రవచనాలు మార్గదర్శకంగా నిలుస్తాయని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక ఎగ్జిబిషన్ గ్రౌండ్ నందు ప్రముఖ ప్రవచనకర్త శ్రీ శ్రీ శ్రీ మద్దిపర్తి పద్మాకర్ గారి 403 వ శ్రీ మద్ భాగవత సప్తాహం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పిల్లలకు, యువతకు చిన్న వయసు నుంచే ఆధ్యాత్మిక చింతన ఆధ్యాత్మిక అలవాట్లు నేర్పించగలిగితే వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసిన వారమవుతమన్నారు. పద్మాకర్ స్వామి వంటి వారు కర్నూలుకు రావడం కర్నూలు నేల అదృష్టమని, ఆయన శిష్యులు ఎంతోమంది శిధిలావస్థకు చేరుకున్న ఆలయాలను జీర్ణోదరణ చేశారన్నారు. అటువంటి కార్యక్రమం ఎవరు చేసినా తన వంతు సహకారం అందిస్తానని టీజీ తెలిపారు. పాడుబడిన ఆలయాలకు జీర్ణోదరణకు మనం 25 శాతం నిధులు పెడితే 75 నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని ఆయన తెలిపారు. మన ప్రాంతంలో ఎక్కడ జీర్ణోదరణకు అవసరమైన దేవాలయాలను గుర్తిస్తే మంత్రి భరత్ ద్వారా నిధులు విడుదల చేయిస్తానని టీజీ వెంకటేష్ తెలిపారు. అంతేకాకుండా శిధిలాలయాలకు సమకూర్చ వలసిన 25 శాతం నిధులు కూడా తాము సొంతంగా భరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్థానికంగా ఉండే ప్రజలు అటువంటి దేవాలయాలను గుర్తించి ఆ దేవాలయ కమిటీ వారిని తీసుకుని తనను సంప్రదించాలని కోరారు. స్వామీజీ ప్రవచనాల కార్యక్రమానికి సంబంధించి ఎటువంటి పబ్లిసిటీ లేకపోయినా ఇంత మంది జనం రావడం ప్రజల్లో పెరుగుతున్న ఆధ్యాత్మిక చింతనకు నిదర్శనం అన్నారు. వారం రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమాన్ని నగర ప్రజలందరూ ఎంతగానో ఆస్వాదించారని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు ఎవరు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన తన వంతు సహకారాన్ని అందిస్తానని టీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్, హరికృష్ణ రెడ్డి, డాక్టర్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ కు రాష్ట్రస్థాయి అవార్డు ..!
- : అవార్డును ప్రకటించిన కేంద్ర మంత్రిత్వ శాఖ
- : డిజిపి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎస్సై నిరంజన్ రెడ్డి

పెద్దకడబూరు జనవరి 9 ప్రభాతవార్త : పెద్దకడబూరు మండలం పోలీస్ స్టేషన్ రాష్ట్రంలోనే అత్యుత్తమ పోలీస్ స్టేషన్ గా ఎంపికై రాష్ట్రస్థాయి అవార్డు దక్కించుకుంది కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ అవార్డును ప్రకటించింది 2026 సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెలెన్సీ అవార్డును శుక్రవారం విజయవాడలో మంగళగిరి నందు ఏపీ హెడ్ క్వార్టర్స్ లో రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా చేతులు మీదుగా పెద్దకడబూరు ఎస్సై నిరంజన్ రెడ్డి అందుకున్నారు సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో పది పోలీస్ స్టేషన్లు ఈ అవార్డుకు ఎంపిక కాగా రాష్ట్రం నుండి పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ అవార్డు దక్కించుకుందని కేంద్ర హోమ్ శాఖ వార్డుకు పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు పెద్దకడబూరు పోలీసులు నేర నియంత్రణ కేసుల దర్యాప్తు , పరిష్కారం, సీసీ కెమెరాలు ఏర్పాటు తదితర చర్యల్లో చురుగ్గా పనిచేయడం వల్లే ఇది సాధ్యమైంది అన్నారు పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ కు అత్యుత్తమ హోం శాఖ అవార్డు రావడం పట్ల ఎస్సై విక్రాంత్ పాటిల్ ఎమ్మిగనూరు డి.ఎస్.పి భార్గవి కోసిగి సీఐ మంజునాథ్ మరియు పోలీసు ఉన్నత అధికారులు అభినందనలు తెలిపారు

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- స్థానిక ఎన్నికల విజయానికి ప్రతికార్యకర్త కృషిచేయాలి : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

పాములపాడు, జనవరి 9, ప్రభాతవార్తః కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమపథకాలను ప్రతికార్యకర్త, నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం పాములపాడు మండల కేంద్రంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నాయకులకు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. పార్టీ అభివృద్ధి, భవిష్యత్తు కార్యచరణ తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. గ్రామాల్లోని సమస్యలను నాయకులు గుర్తించి తక్షణ పరిష్కారదిశగా తమ దృష్టికి తేవాలన్నారు. కష్టపడిపనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అవిశ్రాంతంగా పనిచేస్తున్న ముఖ్య మంత్రి కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో విజయం సాధించే దిశగా ప్రతిఒక్కరు పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, నీటి సంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ రవీంద్రనాథ్‌రెడ్డి, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీలు హరినాథ్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, సొసైటి చైర్మన్లు రాయపాటి గోవిందు, లక్ష్మీకాంతరెడ్డి, జనార్థన్‌రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, స్వాములు, భాస్కర్‌రెడ్డి, నాయిని కృష్ణయ్య, సర్పంచ్ బాలమల్లేశ్వర్‌రెడ్డి, వరప్రసాద్, రామస్వామి, నాయకులు సన్ని, అదిరెడ్డి, వినయ్ కుమార్, రాముడు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నంద్యాలలో కోట్లు విలువచేసే.. కెసి కెనాల్ స్థలం కబ్జా

నంద్యాల, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధిః రెండేళ్ళ క్రితం హడావిడి చేసిన మున్సిపల్, రెవిన్యూ, కెసి కెనాల్ అధికారులు, సర్వేయర్‌లు ఆ ప్రాంతంలో కొలతలు వేసి అక్రమణకు గురైందని రిపోర్టు ఇచ్చి రెండు సంవత్సరాలు దాటింది. నాటి నుండి నేటి వరకు అధికారులు ఎలాంటి చర్య తీసుకోకపోవడం విశేషం. ప్రభుత్వంకు సంబంధించిన కెసి కెనాల్ కాల్వ అక్రమించుకొని భవనాలు కట్టినవారితో భారీగా లాలుచీపడినట్లు ఆరోపనలు వినిపిస్తున్నాయి. పద్మావతినగర్‌లో కావడంతో అక్కడ సెంటు కోటీపైనే పలుకుతుంది. పద్మావతినగర్‌లో లోపల కాదండోయ్ ప్రధాన రహదారిలోనే ప్రభుత్వ స్థలాన్ని అక్రమించుకున్నారని కెసి కెనాల్ అధికారులకు తెలిసినా నేటికి పట్టించుకోకపోవడంతో అర్థం చేసుకోండి. ఒకరు కాదు ఇద్దరు కాదు దాదాపు 10 మంది కెసి కాల్వను అక్రమించుకొని భారీగా భవనాలు నిర్మించారు. మరో వైపు ఈకాల్వ తూర్పువైపు నుంచి గత రికార్డులు చూస్తే కాల్వ స్వరూపమే మారిపోయింది. తూర్పు నుండి పడమర కొంతభాగం వరకు ఉన్న ఈకాల్వను అధికారులు పట్టించుకుంటే భారీ అక్రమణలు గుర్తించవచ్చు. ప్రభుత్వానికి, అధికారులు చిత్తశుద్ధి ఉంటే ఆ కాల్వ పాత రికార్డులను తిరగేస్తే అక్రమణలు గుర్తించవచ్చు. అధికారుల అవినీతి సైతం బయటపడుతుంది.

అర్జీల సమస్యలను త్వరగా పరిష్కరించాలి
- ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ

ఆళ్లగడ్డ, జనవరి 9, ప్రభాతవార్తః ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన అర్జీల సమస్యలను సంబంధిత అధికారులు త్వరగా పరిష్కరించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఆళ్లగడ్డ మండల పరిధిలోని ప్రజలు సుమారు 150 మందికిపైగా అర్జీలు ఆమెకు సమర్పించారు. ఇళ్లు, వృద్ధాప్య పెన్షన్, వికలాంగుల పెన్షన్‌పెంపు రెవిన్యూ సమస్యలు, సీసీరోడ్డు, డ్రైనేజి సమస్యలతో వచ్చిన అర్జీలను ఆమె పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అదేశించారు. అలాగే ఆళ్లగడ్డ మండలంలో ప్రతి సమస్యను పరిష్కరించి ఆళ్లగడ్డ అభివృద్ధికి ఎల్లవేళల అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడవో నూర్జహాన్, ఎమ్మార్వో జ్యోతి రత్నకుమారి, ఎంఈవో శోభావివేకవతి, పంచాయితీ రాజ్ డీఈ వెంకటరెడ్డి, వ్యవసాయ మండల అధికారి కిశోర్‌కుమార్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పార్వతి, మండలస్థాయి అధికారులు, టీడీపీ మండల కన్వీనర్ శీలం హరికుమార్‌రెడ్డి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని విద్యార్థులు విద్యపై మక్కువ పెంచుకోవాలి

బేతంచెర్ల, జనవరి 9, ప్రభాతవార్తః విద్యార్థులు బాల్యదశ నుండే విద్యపట్ల మక్కువ పెంచుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మాజీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కుమారుడు వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు బుగ్గన అర్జున్‌రెడ్డి హితవు పలికారు. శుక్రవారం నూతన సంవత్సరం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపేందుకు వస్తు అందజేసిన పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్, పెన్నులను పలు పాఠశాలల్లో ఆయన విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. పట్టణంలోని శ్రీసరస్వతీ ఉన్నత పాఠశాల హనుమాన్ నగర్ జిల్లా పరిషత్, సంజీవనగర్ అంగన్‌వాడీ సెంటర్, గౌరిపేట శిశుమందిరం, జిల్లా పరిషత్ మెయిన్ పాఠశాలల్లో చదువుతున్న పదవతరగతి విద్యార్థులకు అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి పదవతరగతి విద్యార్థులకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్‌లను ఇతర వార్షిక పరీక్షల సామాగ్రిని అందజేయడం జరిగింది. అయా సందర్భల్లో మాట్లాడుతూ ప్రతిఒక్కరు శుభ సమయాల్లో శుభాకాంక్షలు తెలిపేటప్పుడు పూలదండలు, బోకేలకు ఖర్చుచేయకుండా విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్‌లు తీసుకురవాలని మాజీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పిలుపుమేరకు అభిమానులు, పార్టీ శ్రేణులు వీటిని అందజేయడం జరిగింది. అలాగే విద్యార్థులు కూడ ఇతరులకు ఉపయోగపడేలా శుభాకాంక్షలు తెలుపుకునే సమయంలో అందించే బహుమతులు ఉండాలని అది బాల్యదశ నుంచే అలవర్చుకోవాలని హితవు పలికారు. సరస్వతి శిశుమందిరంలో పాఠశాల కమిటీ ప్రతినిధులు మదుమోహన్‌రెడ్డి, గుండా గోపాల్, మారుతి కృష్ణ శర్మ, మద్దిలేటి స్వామి, ధనుంజయరెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయులు తిరుమలేష్‌గౌడ్, ఉపాధ్యాయులు శ్యాంకుమార్, బుగ్గన అర్జున్‌రెడ్డిని దుశ్యాలువతో సత్కరించారు. అయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ చలంరెడ్డి, గిడ్డంగులశాఖ మాజీ డైరెక్టర్ బాబుల్‌రెడ్డి, రాంమూర్తి, తదితరులున్నారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను.. సమన్వయంతో.. విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి) : మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు, డస్ట్‌బిన్లు, టాయిలెట్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పాదయాత్ర మార్గమంతటా త్రాగునీరు, చలువ పందిళ్లు, టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. భీముని కొలను, కైలాసద్వారం ప్రాంతాల్లో భక్తులు ఆరోగ్య ఇబ్బందులకు గురయ్యే అవకాశాలు ఉన్నందున స్ట్రెచర్లు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని డీఎంఅండ్ హెచ్‌ఓను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవల కోసం 7 అంబులెన్సులను సిద్ధంగా ఉంచడంతో పాటు, 10 ప్రదేశాల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయనున్నారు. అటవీ శాఖ పరిధిలోని చెక్‌పోస్టుల వద్ద మహాశివరాత్రి పర్వదినాల్లో ఎలాంటి రుసుం వసూలు చేయకుండా వాహనాలను అనుమతించాలని ఫారెస్ట్ అధికారులకు సూచించారు. ఆత్మకూరు నుంచి శ్రీశైలం వరకు రహదారి మరమ్మతులు చేపట్టి వాహనాల రాకపోకలు సులభతరం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ శరణ్ మాట్లాడుతూ,అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. గతంలో చోటుచేసుకున్న చిన్న లోటుపాట్లను సరిదిద్దుకుంటూ, సుమారు 3 వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, శ్రీశైలంలో భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ట్రాఫిక్ అంతరాయాలను తొలగించేందుకు 7ప్రదేశాల్లో హైడ్రాలిక్ క్రేన్లు, రికవరీ వ్యాన్లను అందుబాటులో ఉంచామన్నారు. వాహనాల రద్దీ నియంత్రణకు 27 ఎకరాల విస్తీర్ణం లో 5,450 వాహనాలు పార్కింగ్ చేయగల సదుపాయాన్ని కల్పించనున్నట్టు తెలిపారు. ఈ ఏడాది భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొత్తం 36 లక్షల లడ్డు ప్రసాదాలను తయారు చేయడం తో పాటు, వాటి పంపిణీ కోసం 15 లడ్డు ప్రసాదాల కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

కార్పొరేటీకరణ పర్వంలో ప్రభుత్వ విద్య బలి

కర్నూలు విద్య, జనవరి 9, ప్రభాతవార్తః ప్రస్తుత విద్యావిధానంలో జరుగుతున్న మార్పులు ప్రభుత్వ విద్యారంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టుతున్నాయని అల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ (ఏఐఎస్‌ఈసీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు డి రామశేషయ్య అందోళన వ్యక్తం చేశారు. నూతన విద్యావిధానం - 2020 (ఎన్‌ఈపీ-2020 పేరుతో అమలుచేస్తున్న విధానాలు విద్యను హక్కు నుంచి వ్యాపార వస్తువుగా మార్చే ప్రమాదం కలిగిస్తున్నాయని విమర్శించారు. ఎన్‌ఈపీ-2020కు ప్రత్యామ్నాయంగా రూపొందించిన ప్రజా విద్య విధానం (పీఈపీ-2025)ను నేషనల్ పీపుల్స్ పార్లమెంటులో ఆమోదింపచేయాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా ప్రచారం జరుగుతుందని ఏఐఎస్‌ఈసీ తెలిపింది. రాయలసీమ యూనివర్శిటిలోని ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులను ఆహ్వానిస్తు 2026 జనవరి 24న బెంగుళూరులో జరగబోయే నేషనల్ పిపుల్స్ పార్లమెంటుకు హాజరయి ప్రజావిద్య పరిరక్షన ఉద్యమంలో భాగస్వాములు కావాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఏఐఎస్‌ఈసీ జిల్లా కార్యదర్శి వి హరిష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యలో సమానత్వం, సామాజిక న్యాయం శాస్త్రీయ దృక్పదం సెక్యులర్ మరియు ప్రజాస్వామ్య విలువలు బలోపేతం కావాల్సిన అవసరం వివరించారు. విజయభాస్కర్, ఏఐఎస్‌ఈసీ నాయకులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్-340బి నాణ్యతపై ఉన్నతాధికారులు దృష్టిపెట్టాలి

బేతంచెర్ల, జనవరి 9, ప్రభాతవార్తః నంద్యాల నుండి డోన్‌కు అత్యంత త్వరగా చేరుకునేందుకు వేస్తున్న ఎన్‌హెచ్-340బి పనుల నాణ్యతపై ఉన్నతాధికారులు దృష్టిపెట్టాలని సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్ డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్ పనులను పరిశీలించి అక్కడి నుండే నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడుతూ ఎన్‌హెచ్ 340బి గత ప్రభుత్వంలో మాజీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి రూ.650 కోట్లతో మంజూరు చేయించడం జరిగిందని గుత్తేదారు అయిన ద్వారకమాయి కన్‌స్ట్రక్షన్ వారు నాణ్యత లోపంతో రహదారి పనులు ఏళ్లతరబడి కొనసాగిస్తుండడంతో పలువురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఈపనులపై ఉన్నతాధికారులు దృష్టిపెట్టాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు తిరుమలేష్, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు ఉదయ్, కిరణ్, తదితరులున్నారు.

నేటి నుండి క్రికెట్ టోర్నమెంట్

పాములపాడు, జనవరి 9, ప్రభాతవార్తః సంక్రాంతి పండుగ సందర్భంగా నేటి నుండి పాములపాడు జడ్పీహెచ్ హైస్కూల్ నందు క్రికెట్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా టెలికాం సలహాకమిటీ సభ్యులు అతిథి హోటల్ యజమాని కురువ రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా యువతకు క్రికెట్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంటు ప్రారంభానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యులు భైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్, పాములపాడు ఎస్ఐ తిరుపాలు టోర్నమెంటును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈటోర్నమెంటులో విజయంసాధించిన వారికి మొదటి బహుమతి రూ.30 వేలు, రెండవ బహుమతి రూ.20 వేలు, మూడవ బహుమతి రూ.10 వేలు, ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. అసక్తిగల యువత ఎంట్రీ ఫీజు రూ.600 చెల్లించి టోర్నమెంటులో పాల్గొనవచ్చని తెలిపారు.

పీజీఆర్ఎస్‌లో అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

పాములపాడు, జనవరి 9, ప్రభాతవార్తః పాములపాడు మండలంలో ఎంపీడీవో కార్యాలయం నందు శుక్రవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే అధికారులపై మండిపడ్డారు. ప్రజాసమస్యలను పరిష్కరించడం లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భానకచర్ల గ్రామంలో గ్రామ పంచాయితీ తీర్మాణం ఇవ్వకపోవడంతో పంచాయితీ రాజ్ ఏఈ నిర్లక్ష్యం చేయడం వల్ల గ్రామానికి సీసీ రోడ్ల నిధులు నిలిచిపోయాయని జేఈపై ఆగ్రహం వ్యక్త పరిచారు. రెవిన్యూ అధికారులు హౌసింగ్ లబ్దిదారులకు పోజిసిన్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించినందుకు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. రెవిన్యూ అధికారులు ప్రజలను ఇబ్బంది పెట్టకుండా సమస్యలు పరిష్కరించాలని లేదంటే కఠినచర్యలుంటాయన్నారు. 22ఏ చట్టం కింద రైతుల భూముల అన్‌లైన్ చేయడంలో ఇబ్బందులకు గురిచేయకుండా వారి భూములను అన్‌లైన చేయాలని లేనిపక్షంలో కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. వివిధ గ్రామాల నుంచి ఎమ్మెల్యేకు సమస్యల వినతులు అందజేశారు. అయా శాఖల అధికారులకు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అదేశించారు. ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్ఐ తిరుపాలు, డిప్యూటి తహశీల్దార పఠాన్ బాబు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

అంబరాన్ని అంటిన సంక్రాంతి ముందస్తు వేడుకలు

రుద్రవరం, జనవరి 9, ప్రభాతవార్తః మండల కేంద్రం సమీపంలో ఆదర్శపాఠశాల, కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తు సంబరాలు అత్యంత వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు అధ్యక్షతన పీడీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ రజనీ సంధాన కర్త దివాకర్, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది సమన్వయంతో శుక్రవారం విజయవంతంగా నిర్వహించారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం సాంప్రదాయ వస్త్రధారణలో అబ్బురపరిచేలా పాల్గొని భోగిమంటలు, ముగ్గుల పోటీలు, సంక్రాంతి పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. పండుగ ప్రాముఖ్యత వాటి సాంప్రదాయాలు విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈముందస్తు సంక్రాంతి సంబరాల ముఖ్యఉద్దేశమని ప్రిన్సిపాల్ తెలిపారు. సంక్రాంతి పండుగ ద్వారా భారతీయ సంస్కృతిక సాంప్రదాయ విలువలు విద్యార్థుల్లో పెంపొందుతాయని ఉపాధ్యాయ బృందం అన్నారు. ఈకార్యక్రమంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి రూ.500లు, రెండవ బహుమతి రూ.300, మూడవ బహుమతి రూ.200 విద్యార్థులకు అందజేయడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు.

ప్రభుత్వ సర్వేలను సకాలంలో పూర్తిచేయాలి

కొత్తపల్లె, జనవరి 9, ప్రభాతవార్తః ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ సర్వేలను సకాలంలో పూర్తిచేయాలని ఎంపీడీవో మేరి సచివాలయ సిబ్బందికి సూచారు. ఆమె శుక్రవారం మండలంలోని బ్రమరాంభ గూడెం, గోకవరం, శివపురం, ముసలిమడుగు గ్రామాల్లో సర్వేలను తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సిబ్బందికి ఇంటికి వెళ్లి సర్వేలను సకాలంలో పూర్తిచేయాలన్నారు. మండలంలోని 12 గ్రామ పంచాయితీల్లో 10,314 కుటుంబాలుండగా యూనిఫైడ్ సర్వే ద్వారా 922 కుటుంబాల సర్వే పూర్తి అయిందన్నారు. అదేవిధంగా 10,258 కుటుంబాలకు గాను 5,334 కుటుంబాలను సచివాలయ సిబ్బంది వాట్సప్ గవర్నెన్స్ సర్వేద్వారా పూర్తిచేశారన్నారు. మిగిలిన కుటుంబాలను సిబ్బంది వేగవంతంగా సర్వే పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ డిప్యూటి ఎంపీడీవో కెవి ఆర్ శర్మ, పంచాయితీ కార్యదర్శి చిన్నస్వామి పాల్గొన్నారు.

యువ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

బేతంచెర్ల, జనవరి 9, ప్రభాతవార్తః ప్రపంచ యువతకు స్ఫూర్తిదాత అయిన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈనెల 12న కాల్వబుగ్గ సురభిగోశాల నందు నిర్వహించే యువ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని సమన్వయకర్త ముళీధర్ చౌదరి శుక్రవారం పిలుపునిస్తు కరపత్రం విడుదల చేశారు. స్థానిక ఓ ప్రైవేట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా యువజన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. 18 నుంచి 40 సంవత్సరాల వయసులో ఉన్న యువత అనేక రకాల వ్యాపకాలతో చేడు మార్గాల్లో వెళ్తున్నారని వారిని సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దేందుకు యువసమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి వక్తలుగా జయదేవ్, హైకోర్టు న్యాయమూర్తి ప్రవీణ్ హాజరవుతున్నట్లు తెలిపారు. యువత అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. మధుమోహన్‌రెడ్డి, మారుతి కృష్ణశర్మ, రాంమూర్తి, గోపాల్, లక్ష్మీనారాయణ, తదితరులున్నారు.

గోకులం షెడ్డు ప్రారంభం

మహానంది, జనవరి 9, ప్రభాతవార్తః మహానంది మండలం బొల్లవరం గ్రామంలో గోకులం షెడ్డును కెసికెనాల్ ప్రాజెక్టు డైరెక్టర్ బన్నూరు రామలింగారెడ్డి ప్రారంభించారు. రైతుల కోసం తెలుగుదేశం పార్టీ గోకులం షెడ్డు నిర్మించుకునేందుకు నిధులను ఉపాధి హామి పథకం ద్వారా అందజేస్తుందన్నారు. ఈపథకాన్ని పాడిరైతులు ఉపయోగించుకోవాలని కోరారు. ఎంపీపీ యశస్వనీరెడ్డి, టీడీపీ మండల నాయకులు నరాల మౌలీశ్వర్‌రెడ్డి, కిలారు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మహమ్మద్ దౌలా, ఆర్‌డబ్ల్యుఎస్ఏఈ పవన్, ఉపాధి హామి పథకం ఏపీవో మల్లిఖార్జున, భూపాల్‌రెడ్డి, రాముడుగౌడ్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బుగ్గన అర్జున్‌రెడ్డి

బేతంచెర్ల, జనవరి 9, ప్రభాతవార్తః మండలంలోని హనుమాన్ నగర్ కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మైల నాగరాజు కుమారుడు లక్ష్మన్న మృతితో వైఎస్సార్‌సీపీ యువనాయకుడు మాజీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కుమారుడు బుగ్గన అర్జున్‌రెడ్డి శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. లక్ష్మన్న ఈనెల 8న బనగానపల్లె మండలం పలుకూరు క్రాస్‌రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలకు గురై మృతిచెందారు. సమాచారం అందుకున్న బుగ్గన అర్జున్‌రెడ్డి మృతుని ఇంటివద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఆయనతో పాటు మున్సిపల్ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, మాజీ గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబుల్‌రెడ్డి, ఖాజా వుశేన్, పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జీవో నెం.36 ను వెంటనే అమలు చేయాలి

వెలుగోడు, జనవరి 9, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 36ను వెంటనే అమలు చేయాలని ఏపి పిఏసీఎస్ సీఈవోలు డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు వెలుగోడు బ్రాంచి పరిధిలోని సహకార సంఘాల ఉద్యోగులు 5వ రిలే నిరాహార దీక్షలు చేశారు. వారు మాట్లాడుతు 36 జీవో వెంటనే అమలు చేసి జీతాలను పెంచాలని, 2014 పే స్కేల్ పిక్సేషన్ జరగలేని, రిటైర్మెంట్ 62కు పెంచాలని,హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలి, ఎస్ఎల్ఈసీ లేదా డిఎల్ఈ ల ద్వారాఆ కమిటీలను ఏర్పాటు చేసి బదిలీలు జరపాలని,2019 తర్వాత చేరిన ఉద్యోగులను రెగ్యులైజేషన్ చేయాలని సహకార సంఘాల ఉద్యోగులు విధులలో మరణిస్తే వారి కుటుంబానికి రూ.20 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, రైతులకు సహకార సంఘాల ద్వారానే ఋణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పలువురు దీక్ష శిబిరం వద్ద సంఘీభావం తెలిపారు. సీఈవోలు ఎస్.కృష్ణమోహన్, ఎస్.మూర్తుజావలి, జి.గోపాల్, బి.జంబులయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

అమెరికా'దాడిని ఖండిస్తూ సిపిఐ ధర్నా

నంద్యాల హాస్పటల్,జనవరి 9,ప్రభాతవార్త: వెనుజుల దేశ సార్వభౌమాదికారంపై అమెరికా దాడిని ఖండించాలని, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను రక్షించాలని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దురాక్రమణలను యావత్తు ప్రజానికం వ్యతిరేకించాలని, వెనుజుల దేశ అధ్యక్షుడు నికోలస్ మధురోను అతని భార్య సిలియా ఫ్లోర్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని సాయిబాబా నగర్ సర్కిల్ నందు సిపిఐ నాయకులు రంగనాయుడు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు రామాంజనేయులు, ఏఐటియూసీ రాష్ట్ర కార్యదర్శి మునెప్ప,జిల్లా కారయదర్శి నుంకయయ పాల్గొని అమెరికా దుశ్చర్యలను ఖండించారు. జిల్లాలోని సిపిఐ వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శిలు పాల్గొన్నారు.

ఆదోని జిల్లా సాధించే వరకు పోరాటం ఆగదు

ఆలూరు,జనవరి 9,ప్రభాతవార్త: ఆదోని జిల్లా సాధించేంత వరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ ఆదోని డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ తెలిపారు. శుక్రవారం ఆలూరు పట్టణంలో ఆదోని జిల్లా కోసం జేఏసీ నిర్వహిస్తున్న రిలే దీక్షలు 29 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు కూర్చోన్నారు. జేఏసీ నాయకులు భూపేష్, కత్తి రామాంజనేయులు, ఎల్లప్ప, చంద్రకాఆంత్‌రెడ్డి, పూల రామాంజి మాట్లాడుతు అత్యంత వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా ఎంతో అవసరమన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

ఇరుముడితో బయలుదేరిన అయ్యప్పస్వాములు

ఆస్పరి, జనవరి 9, ప్రభాతవార్త: మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో అయ్యప్పస్వామి ఆలయం లో గురుస్వాములు గోవిందు, రంగస్వామి, నరసప్ప స్వాముల ఆధ్వర్యంలో 13 మంది అయ్యప్ప మాల స్వాములకు ఇరుముడి కట్టుకొని శబరిమలైకి శుక్రవారం బయలుదేరారు. ఈ సంధర్భంగా గురుస్వాములు మాట్లడుతు ఎంతో నియమ నిష్టతో 41వ రోజులు అయ్యప్ప మాల ధరించి పూజలు చేయడం చేశారని వారు తెలిపారు. ముందుగా ఉదయం శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో ఆకు పూజ, పుష్పాభిషేకం, పడిపూజ చేసి మహా మంగళ హారతి తో ఇరుముడి కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం మేళాతాలలతో గ్రామంలో చింతలమునిస్వామి దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్ళి స్వామివారి ఆలయంలో పూజలు నిర్వహించి శబరియాత్రకు బయలుదేరారు. భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వీరేష్, రంగస్వామి, రాజశేఖర్, రవి, సాయితేజ, నల్లారెడ్డి, సూరి, వెంకటేషష్, సుదర్శన్. సుష్మిత, మధు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే క్రీడల పట్ల ఆసక్తి కలిగించాలి

తుగ్గలి,జనవరి 9,ప్రభాతవార్త: విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యార్థి దశలోనే క్రీడల పట్ల ఆసక్తి కలిగించడం ఎంతో అవసరమని పత్తికొండ తాలుకా క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ ఈ.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు పత్తికొండ నియోజక వర్గంలోని క్రికెట్ క్రీడా పట్ల ఆసక్తి కలిగిన బాలురకు అండర్-12, అండర్-14 విభాగంలో ఈ నెల 11వ తేదీన క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు కర్నూలు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదోని ఉపకేంద్రం అర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రికెట్ మైదానంలో ఉదయం 8.30 గంటలకు క్రికెట్ సెలక్షన్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన బాలురు ఈ క్రికెట్ సెలక్షన్ క్రీడల్లో పాల్గొన వచ్చునన్నారు.. అండర్-12 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 01.09.2014 జన్మించి ఉండాలని అలాగే అండర్-14 విభాగంలో పాల్గొనే వారు 01.09.2012లో జన్మించి ఉండాలన్నారు. క్రీడాకారులు తమ ఒరిజినల్ డేటా బర్త్ సర్టిఫికెట్, తమ వ్యక్తిగత క్రికెట్ కిట్టు, వైట్ అండ్ వైట్ డ్రస్‌తో హాజరు కావాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలకు 87907.49669 కి సంప్రదించాలని తెలిపారు.

శ్రీనవనంది హైస్కూల్ నందు ఘనంగా ముందస్తు సంక్రాంతి సంభరాలు

నందికొట్కూరు,జనవరి 9,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ నవనంది హైస్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంభరాలు అంబరాన్ని అంటాయి. శుక్రవారం పాఠశాల చైర్మన్ బి.శ్రీధర్, కరస్పాండెంట్ మీనాక్షి శ్రీధర్ ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీ, చిన్నారులు హరిదాసు వేషధారణలో గంగిరెద్దుల సంభరాలు, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలతో సంభరాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. రంగవల్లుల పోటీలలో విజేతలుగా మొదటి స్థానం ఉషారాణి, రెండవ స్థానం రాణి, మూడవ స్థానం మేరీప్రియదర్శిని, నాలుగవ స్థానం టి.వెంకటేశ్వరీ, ఐదవ స్థానం రేణుక, ఆరవ స్థానం మాదవి సాధించగా న్యాయ నిర్ణేతలుగా మీనాక్షిశ్రీదర్, సరళ, రాధా, మాదవి వ్యవహరించారు. జరిగిన ఫుడ్ మేళాలలో విదాయర్థులు పలు రకాలుగా ఆహార పదార్థాలను తయారు చేసి ప్రధర్శనతో తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

బయోలా స్కూల్లో సంక్రాంతి సంభరాలు

తుగ్గలి,జనవరి 9,ప్రభాతవార్త: మండల పరిధిలోని పెండేకల్ ఆర్.ఎస్.లయోలా ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శుక్రవారం సంక్రాంతి సంభరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎర్రం విష్ణువర్ధన్‌రెడ్డి, హెడ్మాస్టర్ ఎర్రం దివ్య దంపతులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతు కనుమరుగైపోతున్న సంక్రాంతి సాంద్రాయాలు ఈతరం విద్యార్థిని విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లు నిర్వహించారు.స్కూల్ ఆవరణంలో భోగిమంటలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దు ఆటల విన్యాసాలు, తెలుగింటి వస్త్రధారణలు, రంగురంగుల రంగవల్లులు, కోడి పందాలు, భోగి మంటల చుట్టు పాటలు పాడుతూ నృత్యాలు చేస్తు ఆనంధోత్సహాలతో సంభరాలు జరుపుకున్నారు. అనంతరం వారు పండుగ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు నాగరాజు,నాగార్జున,లాలు,రాముడు,పెద్ది శ్రీలత,మమత, రాములమ్మ, పాల్గొన్నారు.

భాధిత రైతులకు న్యాయం చేస్తాం

ఆస్పరి,జనవరి 9,ప్రభాతవార్త: భాధిత రైతులకు తప్పని సరిగా న్యాయం చేస్తామని తహసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిదిలోని చిరుమాన్‌దొడ్డి గ్రామానికి చచెందిన 78 మంది రైతులు పిజిఆర్ఎస్ దా్వరా పెట్టుకున్న అర్జీలను ఈనాం ప్రభుత్వ భూమి నుండి పట్ట భూమిగా మార్పులు చేయమని రైతులు జాయింట్ కలెక్టర్ ను కోరారు. దీంతో జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి, రీ సర్వే డిప్యూటి తహసిల్దార్ భీమేష్ గ్రామానికి చేరుక

గ్రామాల అభివృద్ధి కోసం కలిసికట్టుగా అందరు కృషిచేయాలి - ఎంపిపి మండ్ల మల్లేశ్వరి

పగిడ్యాల, జనవరి 9, ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధి కోసం కలిసికట్టుగా అందరు కృషిచేయాలనీ ఎంపిపి మండ్ల మల్లేశ్వరి అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి మండ్ల మల్లేశ్వరి అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం జరిగింది. ఎంపిపి మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు ఎంపిటిసిలు సమన్వయంతో పనిచేస్తే గ్రామాలు అభివృద్ధిచెందుతాయన్నారు. అభివృద్ధికి సహాయసహకారాలు అందిస్తామనీ ఎంపిపి అన్నారు. జెడ్పీటిసి పుల్యాల దివ్య మాట్లాడుతూ రైతులకు యూరియా అందడంలేదనీ వారు ఇబ్బందిపడకుండా తగిన చర్యలు తీసుకోవాలనీ వ్యవసాయ అధికారి డి.మురళీధర్‌కు సూచించారు. యూరియా కొరతలేకుండా యూరియాకోసం ప్రతిపాధలను పంపామనీ సమాధానం ఇచ్చారు. సర్వసభ్యసమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు ఎందుకు రావడంలేదనీ వచ్చినా 5నిముషాలు వుంటారు వెళ్ళిపోతారు అలావచ్చి ఇలా వెళ్లిపోతే సమస్యలు ఎలా పరిష్కామవుతాయి, పనులు కూడా అశించినంతగా కావడంలేదనీ సర్వసభ్యసమావశానికి అందురు వచ్చేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలనీ మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ అన్నారు. సంకిరేణిపల్లెలో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం చేపట్టేలోపు గతంలో నిర్మించిన వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుందనీ, ప్రస్తుతం మరమ్మత్తులైనా చేపట్టాలనీ, పనులు చేసినా బిల్లులు రానందున పనులు చేయలేకపోతున్నామనీ సంకిరేణిపల్ల సర్పంచ్ ప్రభాకరెడ్డి అన్నారు. స్పందించిన ఎంపిపి పనులు చేయించండి నిదులు మంజూరు చేయిస్తామనీ సమాధానం ఇచ్చారు. డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం గ్రామాల్లో చెత్త కనబడకూడదు, ఊర్లో పరిశుభ్రమైన దృశ్యాలు కపిపించాలనీ పిఎస్‌లు ఉదయమే గ్రామంలో తడిచెత్త పొడిచెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సంకిరేణిపల్లె సర్పంచ్ పిఎస్ అందుబాటులోలేదనీ ఫోన్ చేస్తే ఎంత్తడంలేదనీ సిఆర్‌పిలను ఎంపికచేశామనీ చెవుతున్నారు మాగ్రామంలో సిఆర్‌పిఎస్‌లు ఎవ్వరో తను తెలియదనీ సంకిరేణిపల్లె సర్పంచ్ సభదృష్టికితెచ్చారు. డిప్యూటీ ఎంపిడిఓ పిఎస్‌లు హెడ్‌క్వాటర్‌లో తప్పనిసరిగావుండాలనీ, చెత్తను కాలుస్తున్నారు అలాచేయరాదనీ, గ్రామాలలోకి వెళ్లగానే పగిడ్యాలలో చెత్త దర్శనమిస్తుందనీ, చెత్తలేనీ గ్రామ పంచాయితీగా పగిడ్యాలను తీర్చిదిద్దవలసిన భాద్యత అందరిపైన వుంటుందన్నారు. ప్రజల ఆరోగ్యాలను

దృష్టిలోవుంచుకుని మన ఇల్లు ఎలా పరిశుభ్రంగా వుంచుకుంటామో గ్రామాన్ని కూడా అలా వుంచుకోవాలనీ జెడ్పీటిసి సూచించారు. ముస్తాబు కార్యాక్రమానికి అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు అద్దము, దువ్వెన, సోము మొదలగు వస్తువులను అందించాలనీ కోరగా ఎంపిపి అందజేస్తామనీ చెప్పినందుకు వారికి సిడిపిఓ మంగవల్లి కృతజ్ఞతలు తెలిపారు. ఎంఈఓ పి.సుభాన్ మాట్లాడుతూ మండలంలో 8 ఆదర్శపాఠశాలలు ఉన్నాయనీ, మేగా డిఎస్‌సి ద్వారా టీచర్లను భర్తీచేసినా, మండలంలో 8పాఠశాలలలో సింగిల్ టీచర్లు ఉన్నారన్నారు. అదేవిధంగా గురువారం రాష్ట్రపుడ్ కమీషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి అంగన్వాడీ కేంద్రాలను, పాఠశాలలను తనిఖీ చేయగా మధ్యాహ్న భోజనం పలుకు వుందనీ, గురుకులం బాలికల పాఠశాలలో మెను పాటించడంలేదనీ అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు కూడాను పాఠశాలలను పరిశీలించడం మధ్యాహ్నభోజనపథకం తనిఖీ చేయాలనీ విద్యార్థుల ప్రగతిని కూడాను పరిశీలిస్తే ఉపాధ్యాయులలలో బాధ్యతను గుర్తిచేసిన వారవుతారన్నారు. 10వతరగతి పరీక్షలను దృష్టిలోవుంచుకుని ప్రత్యేక క్లాసులను నిర్వహించడం జరుగుతుందన్నారు. పగిడ్యాల రోడ్లపైన స్కూల్ నుండి విద్యార్థినీలు రాగానే ఆకతాయిలు బైకులపై తిరుగుతూ అల్లరి చేష్టలు చేయడంలో విద్యార్థినీలు ఇబ్బందులకు గురవుతున్నారనీ పోలీసులకు సమాచారం అందించి ఆకతాయిల ఆగడాలను అరికట్టేందుకు దృష్టిసారించాలనీ ఎంఈఓ పి.సుభాన్ సభదృష్టికి తెచ్చారు. గ్రామాల్లో చెత్తసేకరణ స్వచ్ఛరథం, ఇంటింటికి తిరిగి ప్రజల్లో అవగాహన కల్పించి పొడిచెత్తఅందజేస్తే వాటికి తూకంవేసివారికి వస్తువులు కూడా అందజేయడం జరుగుతుందనీ, చెత్తలేనీ పరిశుభ్రమైన మండలంగా అదేవిధంగా అన్నిరంగాలలో అభివృద్ధి కోసం అందరు పాడుపడాలనీ ఎంపిడిఓ సుమిత్రమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మంగవల్లి, ఎఓ మురళీధర్, డాక్టర్ అనిల్‌కుమార్, ఎపిఓ మద్దిలేటి, ఎపిఎం కళావతి, ఏఓ నాగేంద్రకుమార్, పశువైద్యాధికారి డాక్టర్ నవీన్‌కుమార్‌రెడ్డి, ఎంఈఓ మురళీమోహన్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ శివకుమర్, హౌసింగ్ ఎఈ అనిల్, పగిడ్యాల, లక్ష్మాపురం, నెహ్రూనగర్, ముచ్చుమర్రి సర్పంచ్‌లు శేషన్న, సిరిగిరి సుజాత, ఎంపిటిసిలు కళావతి, మండల్ల చంద్రమోహన్, సింగిల్ విండో చైర్మెన్ దామోదరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు అస్లాం బాష, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

దేవనకొండ, జనవరి 09, ప్రభాతవార్త; సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ (ఏఐజేఏసీ) సభ్య సంఘాలైన యూటీఎఫ్, ఎస్టీయూ నాయకులు అన్నారు. శుక్రవారం ఏఐ జాక్టో దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు నేడు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు విధులకు నల్లబ్యాడ్జీ ధరించి హాజరయ్యారు. పాఠశాల విరామ సమయంలో ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండలంలోని మాచాపురం జెడ్పీ పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్‌రావు నాయకత్వంలో నిరసన తెలిపారు. ప్రకాష్‌రావు మాట్లాడుతూ ఈ టెట్ నిబంధనల వల్ల దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల్లో అభద్రతాభావం ఏర్పడిందన్నారు. విధుల్లో తీరిక లేకుండా ఉండే ఉపాధ్యాయులు పోటీ పరీక్ష మాదిరిగా ఉండే టెట్‌కు సిద్ధం కావడం చాలా కష్టమని, అందువల్ల సుప్రీంకోర్టు తీర్పు వల్ల ఏర్పడిన ఈ అనిశ్చిత పరిస్థితిని సరిదార్చిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు, ఎస్టీయూ సీనియర్ నాయకులు సుధాకర్, రాజశేఖర్, దస్తగిరి, చంద్రకళ, ప్రకాష్‌రెడ్డి, రాజా, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీలోని ఖాళీ స్థలాలు వాడుకలోకి తేవడమే లక్ష్యం

గడివేముల, జనవరి 09, ప్రభాతవార్త; పంచాయతీలోని ఖాళీ స్థలాలు వాడుకలోకి తేవడమే లక్ష్యమని టీడీపీ నాయకులు, పీఏసీఎస్ సింగిల్‌విండో చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గడివేముల గ్రామంలో ఉన్న, గ్రామానికి సంబంధించిన పాతబడిన బావులు, సామూహిక మరుగుదొడ్లు ఉన్న ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురవ్వకుండా పంచాయతీ ఆస్తులు కాపాడాలన్న ఉద్దేశంతో టీడీపీ నాయకులు, పీఏసీఎస్ సింగిల్‌విండో చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నలుగురికి ఉపయోగపడేలా అరుగులు చిన్న పార్కుల మాదిరిగా అభివృద్ధి పనులు చేస్తామన్నారు. గ్రామానికి సంబంధించిన కొంతమంది దుష్టశక్తులు అభివృద్ధికి ఆటంకం కలుగజేస్తూ అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎవరు అడ్డొచ్చినా అభివృద్ధి పనులు చేసి తీరుతామన్నారు. గ్రామాలను అభివృద్ధి పరుస్తామని చెప్పారు.

ఐకె ఫ్యాక్టరీ పై ఫిర్యాదు

ఆదోని క్రైమ్, జనవరి 9, ప్రభాతవార్త : ఆదోని ఫ్యాక్టరీల వల్ల వచ్చే విషవాయుని, రసాయనాల దుమ్ము ధూళితో శ్వాస కోస సంబంధ జబ్బులతో ఇబ్బందులు పడుతున్నామని న్యాయం చేయాలని మహిళలు వాపోయారు ఆదోని పట్టణం లో దేవీ నగర్ వాసులు శుక్రవారం మున్సిపల్ చైర్పర్సన్ లోకేశ్వరి కమిషనర్ కృష్ణకు సమస్యను విన్నవించారు తమ కాలనీలో సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి ఫిర్యాదు చేయగా స్పందించిన మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి కమిషనర్ కృష్ణ హెల్త్ ఆఫీసర్ సందీప్ కుమార్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాల మద్దయ్య దేవి నగర్ కు చేరుకొని అక్కడ పరిస్థితిని తెలుసుకున్నారు. కాలనీ మహిళలు మాట్లాడారు నివాసాల మధ్యనే ఫ్యాక్టరీలు ఆయిల్ ఫ్యాక్టరీలు జిన్నింగ్ లు ఉన్నాయన్నారు వాటి నుండి వెలువడే వ్యర్థాలు దుమ్ము ఎక్కువ మోతాదులో వెలబడు తున్నాయన్నారు రాత్రి నుంచి ఉదయం లోపు ఇళ్ల మధ్యలో రేణువులు పేరుకుపోతున్నాయన్నారు. ఫ్యాక్టరీల వల్ల రసాయన వ్యర్థాలు వేరే చోటికి తరలించకుండా ఇక్కడే నిలువ ఉంచడం వల్ల దుర్వాసన వస్తుందన్నారు దీంతో జ్వరం దగ్గు జలుబు చర్మవ్యాధులతో ఆనారోగ్యాల పాలవుతు న్నామని వాపోయారు రెక్కాడితే గాని డొక్క నిండని పరిస్థితుల్లో ఉన్నామని తెలిపారు ఇక్కడ అందరూ పేదలే నివసిస్తున్నామని చోక్కిన జబ్బులకు ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు చేయించుకునే స్తోమత లేక అనారోగ్యాలతోనే ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు అక్కడ నిల్వ ఉన్న వ్యక్తాలను డ్రైనేజీ ద్వారా వేరే చోటికి వెళ్లేలా చూడాల్సిన అధికారులు పట్టించుకోలేదని వాపోయారు వీధిలైట్లు వెలగడం లేదని మరుగుదొడ్లు లేవని మహిళలు కమిషనర్ దృష్టికి తెచ్చారు ప్రభుత్వం 15000 ఇస్తుందని మరుగుదొడ్లు నిర్మాణం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి తెలిపారు మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి కమిషనర్ కృష్ణ మాట్లాడుతూ ఫ్యాక్టరీ యజమానులతో మాట్లాడి రసాయనాల వ్యర్థాలు నిలవ ఉండకుండా చూస్తామన్నారు దుమ్ము దూళి రసాయన రేణువులు పిల్ల మధ్యలోకి పడకుండా జాగ్రత్తలు తెలుపుతామన్నారు ఫ్యాక్టరీ నుండి వెలువడే పొగ గొట్టాలు ఎత్తు పెంచుకునేలా చూస్తామన్నారు సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటామని వారు వివరించారు.

ఇంజన్‌బోట్ల యజమానులపై బైడోవర్

పగిడ్యాల, జనవరి 9,ప్రభాతవార్త : పగిడ్యాలంలోని నెహ్రూనగర్‌లో సమీపంలోని అర్లపాడు ఘాట్ వద్ద ఇన్‌జన్‌బోట్ నడుపుతున్న నలుగురు వ్యక్తులపై బైడోవర్ కేసులు నమోదు చేసి తహశీల్దార్ ఎదుట శుక్రవారం ఎఎస్ఐ సుబ్బారావు హాజరుపరిచారు. శ్రీశైలం రిజర్వాయర్‌లో ఏలాంటి అనుమతులు లేకుండా ఇంజన్‌బోట్‌లను నడుపరాదు. కొల్లాపూర్ మండలం సింగోటం జాతరకు అనుమతిలేకుండా ఇంజన్‌బోట్లునడపరాదనీ తెలిపారు.

వైసీపీ న్యాయ విభాగ కమిటీ సెక్రటరీగా అబ్దుల్ ఖైర్

బనగానపల్లె, జనవరి 8, ప్రభాతవార్త: వైఎస్ఆర్సిపి రాష్ట్ర న్యాయ విభాగ కమిటీ సెక్రటరీగా బనగానపల్లెకు చెందిన అబ్దుల్ ఖైర్ ని నియమిస్తూ వైయస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీసినట్లు బనగానపల్లె వైసీపీ కార్యాలయ విభాగం గురువారం తెలిపారు. ఈ నేపథ్యంలో ఖైర్ కు పార్టీ కి చెందిన పలువురు నాయకులు అభినందనలు తెలిపినట్లు వారు పేర్కొన్నారు.

రాకేష్ రెడ్డి ఉన్నత స్థాయికి ఎదగాలి..!

పెద్దకడబూరు, జనవరి 9, ప్రభాతవార్త ; మంత్రాలయం టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి తనయుడు రాకేష్ రెడ్డి రాజకీయంగా ఉన్న స్థాయికి ఎదగాలని పెద్దకడబూరు సొసైటీ డైరెక్టర్ ఎంజి నరసన్న కోసిగి మార్కెట్ డైరెక్టర్ కలగట్ల లక్ష్మన్న మాజీమండల కార్యదర్శి దశరథ రాముడు, మండల కార్యదర్శి రామాంజనేయులు అన్నారు శుక్రవారం మండల పరిధిలో చిన్న కడబూరు గ్రామంలో రాకేష్ రెడ్డితో కలిసి ఆంజనేయస్వామికి దేవాలయంలో ప్రత్యేకపూజలు చేశారు. రాకేష్‌రెడ్డిని పూల మాలతో సన్మానించారు. రాజశేఖర్ కల్లులక్ష్మన్న రంగస్వామి పాల్గొన్నారు

కొలిమిగుండ్లలో త్యాగరాజస్వామి ఆరాధన

కొలిమిగుండ్ల, జనవరి 9, ప్రభాతవార్తః కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని నాయి బ్రహ్మణ కాలనీలో ఉన్న త్యాగరాజస్వామి ఆరాధన ఘనంగా నిర్వహించారు. ఆరాధన సందర్భంగా నాయి బ్రహ్మణులందరు ఉదయం త్యాగరాజస్వామి గుడివద్దకు వెళ్లి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం తా ్యగరాజుస్వామి చిత్రపటాన్ని ట్రాక్టర్‌లో గ్రామంలోని పురవీధుల గుండా గ్రామోత ్సవం డప్పువాయిద్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ శివరాముడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నాయిబ్రహ్మణుల సంఘం ప్రసిడెంట్ మంగళి రామచంద్రుడు, మంగలి డిష్ గోపాల్, కృష్ణమోహన్, బి రామకృష్ణ, బి రాంమోహన్, బి వీరాంజి, బి దస్తగిరి, తదితర నాయిబ్రహ్మణులదరు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

ముగిసిన ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ క్రికెట్ పోటీలు

కర్నూలు సీటీ, జనవరి 09, ప్రభాతవార్త ; కర్నూలు జిల్లా కేంద్రంలో గత నాలుగు రోజులుగా స్థానిక అవుట్ డోర్ స్టేడియం స్టేడియం నందు జరుగుతున్న అసోసియేషన్ క్రికెట్ పోటీలు ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలను అందజేశారు. కర్నూలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ క్రికెట్ పోటీలో ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన జట్టు ప్రథమ బహుమతి సాధించగా, నియోజకవర్గానికి చెందిన జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది.

ప్రధానమంత్రి సూర్యఘర్‌ను వినియోగించుకోవాలి

మంత్రాలయం, జనవరి 09, ప్రభాతవార్త ; విద్యుత్ శాఖలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని వినియోగ దారులు వినియోగించుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ గోవింద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పురవీధులగుండా తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించారు. ట్రాన్స్‌ఫార్మర్‌లకు మరమ్మతులు చేశారు. రైతులు తమ పొలాల్లోని ట్రాన్స్‌ఫార్మర్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ నరసప్ప, ఆయా గ్రామాల లైన్‌మెన్‌లు, టీడీపీ నాయకులు బంద్రాళ్ల నరసింహులు, పోలి వీరేష్ పాల్గొన్నారు.

జాతీయ రోడ్డు భద్రతా మసోత్సవాలు - 2026

కర్నూలు, జనవరి 09 ప్రభాతవార్త ప్రతినిధి : రవాణా కమీషనర్ వారి ఆదేశాల మేరకు 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026 జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా జనవరి 9వ తేదీ శుక్రవారం సాయంత్రము 4.00 గంటలకు ఉపరవాణా కమీషనర్ కార్యాలయము, బి.తాండ్రపాడు, కర్నూలు నందు కాంట్రాక్టు క్యారేజ్ మరియు టూరిస్ట్ బస్సుఓనర్స్‌తో సమావేశము నిర్వహించడమైనది. ఉపరవాణా కమీషనర్ బస్సు యజమానులకు సంక్రాంతి పండుగ సందర్భముగా అదిక బస్సు చార్జీలు వసూలు చేయవద్దని, రెండవ డ్రైవర్ ఉండాలి మరియు రోడ్డు భద్రత నియమాలను ఖచ్చితముగా పాటించాలని తెలియచేసారు, నిబంధనలను అతిక్రమించిన బస్సులపై కేసులు నమోదు చేస్తామని తెలియచేసారు. ప్రతి బస్సులో హెల్ప్ లైన్ నంబర్ +91 9281607001 డిస్ప్లే చేయాలి. బసుకు సంబంధించిన అన్ని వాలిడ్ పత్రాలు ఫిట్నెస్ సర్టిఫికెట్, టాక్స్, పర్మిట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్స్ మరియు భద్రతా ప్రమాణాలు (ఎమర్జెన్సీ ఎక్స్ ట్, ఫైర్ ఎక్స్టింగుషర్స్, సేఫ్టీ హ్యామర్, ఫస్ట్ ఎయిడ్ కిట్) పాటించాలి. బస్సులో పేలుడు పదార్థాలు, కమర్షియల్ సామాన్లు) తీసుకొని వెళ్ళరాదు తెలియజేశారు. ఉపరవాణా కమీషనర్ శ్రీమతి ఎస్. శాంత కుమారి, మోటార్ వాహనముల తనిఖీ అధికారులు శ్రీ కె. రవీంద్ర కుమార్, శ్రీ ఎస్. నాగరాజ నాయక్, శ్రీ యం.వి.సుధాకర్ రెడ్డి, శ్రీ ఎన్. గణేష్ బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ రీసర్చ్ స్కాలర్‌షిప్‌కు శాంతిరామెడికల్ కాలేజి విద్యార్థులు ఎంపిక

: ప్రసంశా పత్రాలు అందించిన చైర్మన్

నంద్యాల, జనవరి 9, ప్రభాతవార్తప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా యన్‌టిఆర్ యూనివర్శిటీ రీచర్స్ స్కాలరుషిప్‌కు కు నంద్యాల శాంతిరాం మెడికల్ కాలేజి విద్యార్థులు ఎంపిక అయినట్లు కాలేజి కరస్పాడెంట్ మిద్దె శాంతిరాముడు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజి విద్యార్థులకు ఏటా యన్‌టిఆర్ యూనివర్శిటీ రీచర్స్ స్కీలరు షిప్‌ను మంజూరు చేయడము జరుగుతుంది. గత ఏడాది అంటే 2024:2025 ఏడాదికి సంబందించి శాంతి రాంమెడికల్ కాలేజిలో యన్‌టిఆర్ యూనివర్శిటీ రీచర్స్ స్కాలరుషిప్‌కు విద్యార్థులు ఎంపిక కావడము జరిగిందని చెప్పారు. అందులో బాగంగా అండర్ గ్రాడ్యుయేట్‌స్టూడెంట్ రీచర్స్ స్కాలరుషిప్ పథకముకింద సర్టిఫికెట్ నపొందిన షేక్ హర్షియా భాను,. పాపిరెడ్డి మోక్షితలు ఎంపిక అయ్యారని చెప్పారు ఈసందర్భముగా కరస్పాడెంట్ మిద్దె శాంతిరాముడు మాట్లాడుతూ యన్‌టిఆర్ యూనివర్శిటీ రీచర్స్ స్కాలరు షిప్‌కు మా కాలేజి విద్యార్థులు ఎంపిక కావడము చాలా గర్వంగుందని చెప్పారు. వారికి మిద్దె శాంతిరాముడు అవార్డు పత్రాలను అందించారు. ప్రిన్సుపల్ అర్‌చావన్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు

: వెల్లాల దంపతులు

ఆదోనిటౌన్, జనవరి 09, ప్రభాతవార్త; పేద బ్రాహ్మణులు ఎవరైనా మరణించిన వెంటనే కర్మకాండలు నిర్వహణ కోసం గరుధ అనే పథకాన్ని ప్రవేశపెట్టి రూ.10వేలు ప్రభుత్వంద్వారా అందజేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించడం హర్షణీయమని బీజేపీ నాయులు వెల్లాల మధు సూదనశర్మ, కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ అన్నారు. శుక్రవారం వారు విలే కరుల సమావేశంలో మాట్లాడారు. బ్రాహ్మణులు, అర్చక పురోహితుల సమస్యలపైన అనేక వేదికలపైన ప్రస్తావించిన ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి.వి.పార్థసారథి కృషి కూడా ఉందని తెలిపారు. ఈ ప్రభుత్వ గరుడ పథకాన్ని ప్రవేశపెట్టడం ద్వారా బ్రాహ్మణుల పట్ల చంద్రబాబునాయుడికి ఉన్న అభిమానాన్ని చాటి చెప్పినట్లయ్యిందని మధుసూదనశర్మ, లలితమ్మ తెలిపారు. గతంలో 2014-2019 వరకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈపథకం ఉండేదని, అప్పుడు కొన్నివేల కుటుంబాలకు న్యాయం జరిగిందన్నారు. 2019 తర్వాత జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత బ్రాహ్మణ కార్పొరేషన్ కి బడ్జెట్ పేరుతో నిధులు కేటాయింపు అన్నారే తప్పా కార్పొరేషన్ అకౌంట్‌లోకి నిధులు కేటాయింపు జరగలేదన్నారు. గరుడ పథకంతో పాటుగా అనేక పథకాలు అమలుకు నోచుకోక పేద బ్రాహ్మణులకు అన్యాయం జరిగిందన్నారు. మళ్లీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడంద్వారా రాష్ట్రంలోని బ్రాహ్మణులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ఎమ్మెల్యే పార్థసారథికివాఆరు కృతజ్ఞతలు తెలియజేశారు.

యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

ఆదోనిలీగల్, జనవరి 09, ప్రభాతవార్త; యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దని, బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని ఆదోని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.అర్చన పిలుపునిచ్చారు. శుక్రవారం ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో యువజన దినోత్సవ వారోతసవాల సందర్భంగా విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదివి అభివృద్ధి చెందాలన్నారు. సెల్‌ఫోన్ వినియోగం మంచి పనులకు వినియోగించాలే కానీ చెడు పనులకు వినియోగించరాదని సూచించారు. సీనియర్ న్యాయవాది హెచ్ఎం శివకుమార్‌శర్మ, బాలకృష్ణ, శ్రీధర్‌లు విద్యార్థులు చట్టాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

బుడజంగా విద్యార్థుల కష్టాలు తీర్చుతున్న స్టారు సోసైటీ

నంద్యాల, జవవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న బుడజంగాల పేద విద్యార్థులను హక్కున చేర్చుకుని వారికి ఓర్పుతో విద్యను అందిస్తున్న స్టాసైటీ దంపతులు రాజేశ్వరి సుబ్బరాయుడు అబినందనీయులని రాష్ట్ర బుడజంగాల రాష్ట్ర అద్యక్షులు తూర్పునాటి మనోహరు అన్నారు. శుక్రవారము రాష్రబుడజంగాల రాష్ట్ర అద్యక్షులు తూర్పునాటి మనోహరు నంద్యాల పట్టణంలోని నేతాజీ సుబాస్ చంద్రబోస్ అవాసియా విద్యాలయం అర్బన్ హస్టల్ 140 మంది విద్యార్థులున్న హాస్టలను తనికీ చేశారు. అక్కడు స్టార్ సొసైటీ దంపతులు పేద విద్యార్థుల కోసం శ్రమిస్తు తీరును చూసి చలించారు. అక్కడ ఉన్న 140 పేదల పిల్లలను చూసి వారికి అక్కడ ఏర్పాట్లు చేస్తు వసతులను చూసి ఎంతో సంతోషించారు. ఈసందర్భముగా వారికి దుపట్లను అయన పంపిణీ చేశారు అనంతరము అయన మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని సంచార దళిత యాచక వృత్తితో నిండి పిల్లలు చదువులకు దూరంగా ఉంటున్న బాల్యపు పిల్లలనుఈయొక్క హస్టల్‌ద్వారా ప్రభుత్వ సహకారములో న్యాయం చేస్తున్నందుకు సంతోషముఉందన్నారు. ఈ హస్టల్‌ల్లో అడపిల్లలు, మగ పిల్లలకు వేరు వేరుగా వసతులు నిర్వహకులు ఏర్పాట్లు చేశారన్నారు. మంచి క్వాలిఫైడ్ టీచర్లతో ఈ యొక్క పిల్లల భవిషత్తుకు వెలుగు నింపాలని మీ కృషి, తెలివిని ఉపయోగడించి వారికి మంచి ప్రవర్తనతో పాటు వీరి జీవితాలలో వెలుగు నింపేలా చూడాల్సిన బాద్యత మీపైన ఉందాన్నారు. జిల్లా కలెక్టరును కలిసి బుడజంగాల పిల్లల హస్టలకు స్థలంకేటాయించాలని వినతి అందించారు.

రాజకీయాల్లో..అబ్దుల్లాపురం బాషా పాత్ర ఎంతో కీలకం

ఆత్మకూరు, జనవరి 9, ప్రభాతవార్త : శ్రీశైల నియోజవర్గ రాజకీయ ముఖచిత్రంలో బుడ్డా కుటుంబానిది విశిష్టమైన స్థానం.. ఇందులో అనేకమంది ముఖ్య అనుచరుల పాత్ర అంతే కీలకం.. బుడ్డా కుటుంబ విలువలను పాటిస్తూ.. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నిరంతరం పాటుపడుతూన్న నాయకుల్లో ఆత్మకూరు పట్టణానికి చెందిన అబ్దుల్లాపురం బాషా ముందువరుసలో ఉంట

అభివృద్ధి చేసే సంస్కృతి వైసిపిది..!

: తాళం చేసే సంస్కృతి కూటమి ప్రభుత్వంది
మాజీమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి
డోన్ రూరల్ జనవరి 9 ప్రభాతవార్త :

రాష్ట్రంలో అభివృద్ధి చేయడంలో వైసీపీ సంస్కృతి అయితే తాళం గొలుసులు వేసే సంస్కృతి కూటమి ప్రభుత్వం అని రాష్ట్ర మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు శుక్రవారం పట్టణ సమీపంలోని ఉడుములపాడు దగ్గర టిటిడి కళ్యాణ మండపం పరిశీలించడానికి వస్తున్నాడని తెలుసుకొని సంబంధిత నాయకులు అధికారులు గేటుకు తాళాలు వేసి పోవడం ఎంతవరకు సమంజసం వాపోయారు వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వ హాయంలో టిటిడి కళ్యాణమండపాలని పేద బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేస్తే వాటిని ఓపెన్ చేయకుండా దాదాపు 18 నెలలు కావస్తున్న ఓపెన్ చేయకుండా నిరుపయోగంగా ఉంచడం భావ్యమా అన్నారు వైసిపి చేసిన అభివృద్ధి పనులను చూసి కూటమి ప్రభుత్వం వాటిని అడ్డుపడుతూ అభివృద్ధికి నోచుకోవడం లేదని విమర్శించారు వైఎస్ఆర్ పార్టీ హాయంలో చేసిన అభివృద్ధి పనులే కనబడుతున్నాయి తప్ప కూటమి ప్రభుత్వం చేసింది మాత్రం శూన్యమని అన్నారు కూటమి ప్రభుత్వం కూటమి నాయకులు గేట్లకు తాళాలు వేయవచ్చు కానీ ప్రజల గుండెల్లో వెయ్యడానికి మీతో ఎప్పుడు కాదని హేళన చేశారు రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వంలో పిల్లలకు అమ్మ ఒడి అని ఏర్పాటు చేస్తే దానిని కూడా మేమే కనిపెట్టామంటూ కూటం ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటు అన్నారు అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి ఆయంలో చేసిన ప్రతి పనిని మేమే కనిపెట్టామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు ఏది ఏమైనా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ సత్తా ఏంటో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి విజయం సాధించాలని అన్నారు వైఎస్ఆర్ పార్టీనీ నమ్ముకున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని దీనిని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలు పై ప్రతి నాయకుడు సైనికుడిగా

తరలి ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి నాయకులు కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు గ్రామీణ ప్రాంతాలు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ జడ్పిటిసి బద్దలు రాజకుమార్ మండల అధ్యక్షులు సోమేశ్ యాదవ్ పట్టణ అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి మల్లంపల్లి రామచంద్రుడు రవి గౌడ్ రామ్మోహన్ దినేష్ గౌడ్ బొబ్బల శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

స్వామి వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని.. చైతన్యవంతం కావాలి

: సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్
కర్నూలు జనవరి 09 ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విద్యా, మేధా, ప్రతిభా పోటీలు సెయింట్ జోసెఫ్ కళాశాలలో ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ డా. వేణుగోపాల్ మాట్లాడుతూ "లేవండి! మేల్కొలపండి! మరియు లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగవద్దు!" అని యువతను ప్రోత్సహించిన వివేకానందుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, నేటి యువత తమ శక్తి సామర్థ్యాలను, ఆలోచనలను దేశ నిర్మాణానికి ఉపయోగించాలని, సామాజిక మార్పులో యువత పాత్ర ఎంతో కీలకమైనదని వారి ఉత్సాహం, నైపుణ్యాలు దేశ పురోగతికి దోహదపడాలని పిలుపునిచ్చారు. డి యస్ పి మహబూబ్ బాషా మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత డ్రగ్స్, ఆల్కహాల్, పొగాకు, గుట్కా వంటి చెడు వ్యాసనాలకు ఆకర్షతులు కాకూడదని వాటివల్ల

జాతి నిర్వీర్యం అవుతుందని, కావున దురవ్యాసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి దీప్తి ప్రసంగిస్తూ యువతలో నైపుణ్యాభివృద్ధి, విజ్ఞానం, సామాజిక బాధ్యత పెంపొందించడంలో ఇటువంటి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. లయన్స్ జిల్లా గవర్నర్ అడ్వైసర్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ లీగల్ సర్వీస్ యూనిట్ మెంబెర్ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ప్రసంగిస్తూ స్వామి వివేకానందుడి బోధనలు యువతలో ఐక్యత, ఆత్మవిశ్వాసం, ఆధ్యాత్మిక చింతన అభివృద్ధి చేయటం, అందరూ దేశభక్తి కలిగి ఉండి, మన సంస్కృతి పట్ల గర్వపడాలనే సందేశాన్ని ఇస్తాయాన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి లక్ష్మి నారాయణ, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిణి రాధిక, కళాశాల కన్వీనర్ శ్రీమతి శ్రావణి, జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ.

: ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వరరెడ్డి

ఎమ్మిగనూరు రూరల్ జనవరి 09 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన 36 మంది బాధితులకు రూ. 27.72 లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే బివి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమంపై, పెద్ద పీట వేసిందని ఇప్పటివరకు నియోజకవర్గంలోని 180 మంది బాధితులు ఒక కోటి 50 లక్షల కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందుకున్నారని, గత ప్రభుత్వంలో ఆర్భాటంగా చెక్కులు పంపిణీ చేసిన అమౌంట్ వెయ్యలేదు. కోటిపై ప్రభుత్వం చేసి చూపించే ప్రభుత్వమని వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మహేష్, మండల అధ్యక్షులు వెంకటేశులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీల నాయకులు, కార్యకర్తలు, బాధితులు పాల్గొన్నారు.

కెసికెనాల్‌లో గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం

పాములపాడు, జనవరి 9, ప్రభాతవార్తః

ఈనెల 6 తేది రాత్రి గంటల సమయంలో కోల్స్ ఆనందాపురం గ్రామానికి చెందిన వంశీ ఇంట్లో అప్పుల విషయంపై గొడవపడి కెసి కెనాల్‌లో దూకారు. వంశీ అచూకి కొరకు గత రెండురోజులుగా ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు తీవ్రంగా గాలించారు. శుక్రవారం భానకచర్ల హెడ్‌రెగ్యులెటర్ సమీపంలో ఎస్‌డి ఆర్ఎఫ్ బృందం వంశీ మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు. ఈఘటనపై నాగమ్మ కుటుంబంలో అప్పుల విషయంపై కెసి కెనాల్‌లో దూకినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ తిరుపాలు కేసు నమోదుచేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల.. పంపిణి

– భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి

రుద్రవరం, జనవరి 9, ప్రభాతవార్తః

మండల కేంద్రం రుద్రవరం గ్రామానికి చెందిన ఐదు మందికి సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అదేశాల మేరకు భూమా నివాసంలో ఆళ్లగడ్డ టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమా కుటుంబాన్ని నమ్మినవారికి ఎల్లప్పుడు వారి వెన్నంటే ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో రుద్రవరం మండల ఐటీపీ సోషల్ మీడియా మండల ఇంచార్జీ మొలక గు ర్రప్ప ఉన్నారు.

ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ కార్యక్రమం తనిఖీ

కర్నూలు హాస్పిటల్ జనవరి 9 ప్రభాతవార్త :

కర్నూలు నగరంలోని గడ్డ,బండిమెట్ట,జొహరాపురం–1, పరది ప్రాంతాలలో 09 జనవరి 2026న నిర్వహించిన ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ కార్యక్రమాన్ని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ పి. ఉమ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల 9వ తేదీన గర్భిణీ స్త్రీలకు ఉచితంగా నాణ్యమైన ప్రసూతి పూర్వ సంరక్షణ సేవలు అందించడం ద్వారా తల్లి, శిశు మరణాలను తగ్గించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు శారీరక పరీక్షలు, రక్తపోటు, హిమోగ్లోబిన్, మూత్ర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అలాగే మాతా–శిశు ఆరోగ్య సేవల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిల్కారి కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య సమాచారం వాయిస్ కాల్స్ రూపంలో ఉచితంగా అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

ఎల్ఐసి బీమా పాలసి ప్రజల బ్రతుకులకు భరోసా..!

: ఎల్ఐసి ఏజెంట్ల కు ఇబ్బందులు లేకుండా చూస్తాం : ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి,

మంత్రాలయం టౌన్9, ప్రభాతవార్త :

ఎల్ఐసి బీమా పాలసి ప్రజల బ్రతుకులకు ఎంతో భరోసా గా ఉంటుందని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రాలయం మండల కేంద్రంలోని హెచ్ ఆర్ బి కళ్యాణ మండపం లో నిర్వహించిన లైఫ్ ఇన్సూరెన్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫి) కడప డివిజన్ ఆధ్వర్యంలో విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి హాజరయ్యారు. అలాగే ఎమ్మెల్యే గారి కి లియాఫి అధ్యక్షులు జయభారతి రెడ్డి గారు మరియు కమిటీ సభ్యులు బోకే అందజేసి పూలవర్షం కురిపిస్తూ ఘన

స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మాట్లాడుతూ 1956లో ప్రారంభమైన ఈ సంస్థ రూ 5 లక్షల రూపాయలతో ప్రారంభమై ఈ రోజు నాటికి ఈ సంస్థ దాదాపు రూ 50 లక్షల కోట్లతో అభివృద్ధి చెందడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరి కి ఎల్ఐసి భీమ ఉండటం వల్ల ఎదైనా ప్రమాదం జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు ఎల్ఐసి అండగా నిలవడం జరుగుతుందని వివరించారు. అంతే కాకుండా 50 వేల రూపాయలు మించి కమిషన్ పొందే ఏజెంట్లకు రేషన్ కార్డు తొలగిపోవడం దారుణమన్నారు. దీనికి తోడు ప్రోపోషన్ ట్యాక్స్ పేరుతో ఏజెంట్ల ఎదుర్కొంటున్న సమస్యలను వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గారికి శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కావున ప్రతి ఒక్కరూ మీకు తొచ్చినంత లో ఎల్ఐసి పాలసీ తీసుకుంటే కుటుంబానికి మేలు చేసిన వారవుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తదితరులు ఉన్నారు.

నైపుణ్యం పోర్టల్ లక్ష్యాలు.. పూర్తి చేయాలి

: జిల్లాలో 5,000 రిజిస్ట్రేషన్లు, 5,000 ఏఐ ఇంటర్వ్యూల లక్ష్యం

కర్నూలు, జనవరి 09, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నైపుణ్యం పోర్టల్‌లో నిర్దేశించిన లక్ష్యం మేరకు రిజిస్ట్రేషన్లు, ఏఐ ఇంటర్వ్యూలను సంక్రాంతి లోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో స్కిల్ డెవలప్మెంట్, ఇండస్ట్రీ కనెక్ట్ అంశాలపై జిల్లా ఉపాధికల్పనాధికారి, స్కిల్ డెవలప్మెంట్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నైపుణ్యం పోర్టల్ ద్వారా జిల్లాలో 5,000 రిజిస్ట్రేషన్లు, 5,000 ఏఐ ఇంట ర్వ్యూలు నిర్వహించేందుకు లక్ష్యంగా నిర్ణయించా మని తెలిపారు. ఇప్పటివరకు 5,166 రిజిస్ట్రేషన్లు, 1,937 ఏఐ ఇంటర్వ్యూలు పూర్తయ్యాయని స్కిల్ డెవలప్మెంట్ అధికారి వివరించినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాలను సంక్రాంతి లోపు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రతి నెల నాలుగు జాబ్ మేళాలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. స్కిల్ హబ్‌లలో నిరంతర శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, శిక్షణతో పాటు ఉపాధి, ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ఇండస్ట్రీ కనెక్ట్ కార్యక్రమం కింద పాలిటెక్నిక్,

ఐటీఐ కళాశాలల్లో విద్యాభ్యాసం చేసిన యువతకు పరిశ్రమలతో టైఅప్ చేసి, ఆయా పరిశ్రమలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని పేర్కొన్నారు. పరిశ్రమల్లో స్థానిక యువతకు ఎక్కువగా ఉద్యోగాలు లభించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సీపీఓ భారతి, జిల్లా ఉపాధికల్పనాధికారి దీప్తి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

మినీ గోకులం షెడ్డులను ప్రాంభించిన ఎమ్మేల్యే

నందికొట్కూరు, జనవరి 9, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 10.బొల్లవరం గ్రామంలో రూ.2 లక్షలతో నూతనంగా నిర్మించిన మూడు మినీ గోకులం పెడ్డులను శు క్రవారం నియోజకవర్గం ఎమ్మేల్యే గిత్తా జయసూర్య ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలోని బొగ్గుల రాధిక కు మంజూరు అయిన ముఖ్యమంత్రి సహానిధి నుండి మంజూరు అయిన రూ. 41,084 ల చెక్కును ఎమ్మేల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సుబ్రమణ్యం శర్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ సుందర్‌రెడ్డి,

లక్ష్మినారాయణరెడ్డి, మాజీ సర ప్చంచ్ శేషన్న, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నల్లమల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జవ్వాజి సుంకన్న జయంతి వేడుకలలో..

పాల్గొన్న ఎమ్మేల్యే : నందికొట్కూరు గ్రామాభివృద్ధికి కోట్లాది విలువ చేసే భూములను దానం చేసిన ప్రదమ సర్పంచ్ స్వర్గీయ జవ్వాజి సుంకన్నగౌడ్ 138 జయంతి వేడుకలలో ఎమ్మేల్యే గిత్తా జయసూర్య పాల్గొన్నారు. శుక్రవారం శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మేల్యే ముందుగా జవ్వాజి సుంకన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు అనాడు ఆయన ఎంతో దూరదృష్టితో గ్రామాభివృద్ధి కొరకు ఎన్నో ఎకరాల భూమిని దానం చేశాడని, నేడు ప్రధాన కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయం ఉన్నాయని ఏడు వాటి విలువ కోట్లాది రూపాయలు చేస్తాయని అలాంటి మహానీయుడు తరతరాలు గుర్తించు కుంటారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి సుంకన్న

సమన్వయంతో.. అభివృద్ధికి కృషి చేయాలి

– సమావేశంలో విద్యుత్‌శాఖ ఏఈపై ధ్వజమెత్తిన సభ్యులు

హాలహర్వి, జనవరి 09, ప్రభాతవార్త;

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీఓ వరలక్ష్మీ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నెట్టికంటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం మండల ఉపాధ్యక్షుడు నాగేష్ మాట్లాడుతూ మండలంలోని సాకిబండ, కొక్కరచేడు, సిద్ధాపురం, బల్లూరు గ్రామాల్లో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ఈ విషయమై స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ వెంకటరమణి మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్నివిధాలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

– అక్రమ విద్యుత్ కనెక్షన్లలో విద్యుత్‌శాఖ అధికారులు

చేతివాటాను ప్రదర్శిస్తున్నారని సిద్ధాపురం ఎంపీటీసీ గాదిలింగప్ప, విరుపాపురం ఎంపీటీసీ ప్రభాకర్‌గౌడ్‌లు శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో విద్యుత్ శాఖ ఏఈ జంబయ్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ కనెక్షన్ల విషయంలో చేతివాటా ప్రదర్శిస్తున్నారని వారు ఆరోపించారు. బోర్లు, బావులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వకుండా ఎల్ఎల్‌సీ కాలువ అక్రమ జలచౌర్యానికి విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని వారు ట్రాన్స్‌కో ఏఈపై ధ్వజమెత్తారు. ఎల్ఎల్‌సీ కాలువ అక్రమ జలచౌర్యానికి అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంతో ఆయకట్టు రైతులకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. విద్యుత్‌శాఖ అధికారులు అక్రమ విద్యుత్ కనెక్షన్లు

ఇస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఇస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న విద్యుత్‌శాఖ అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండలంలోని సిద్ధాపురం, సాకిబండ తదితర గ్రామాల్లో రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు కోసం జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని పీఆర్ ఏఈ సోమన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మినారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ వెంకటరమణి, ఏపీఓ చక్రవర్తి, హౌసింగ్ ఏఈ అనిరుధ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌభాగ్యమ్మ, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

బాధితుడు, పంచాయతీ కార్యదర్శి పరస్పర దాడి

– డెత్ సర్టిఫికెట్ మంజూరుకు రూ.10 వేలు అడిగాడంటున్న బాధితుడు
– పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పంచాయతీ కార్యదర్శి

మంత్రాలయం, జనవరి 09, ప్రభాతవార్త;

మండల పరిధిలోని వగరూరు పంచాయతీ కార్యదర్శి దశరథ్ విచక్షణ కోల్పోయాడు. తాను ప్రభుత్వ ఉద్యోగి అన్న సంగతి మరిచిపోయాడు. బాధితుడితో బహిరంగంగా గొడవకు పాల్పడ్డాడు. ఈ గొడవను చూసిన గ్రామ ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు. వివరాల మేరకు వగరూరు గ్రామానికి చెందిన ఖాదర్‌బాషా అనే వ్యక్తి తల్లి గత కొన్ని నెలల క్రితం పెద్దకడబూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. అప్పటి నుంచి ఖాదర్‌బాసా వారి అమ్మ డెత్ సర్టిఫికెట్ మంజూరుకు సచివాలయంకు తిరుగుతూ ఉన్నాడు. అయితే కార్యదర్శి వారి అమ్మ పెద్దకడబూరు వద్ద మృతిచెందడంతో అక్కడే సర్టిఫికేట్ మంజూరు చేస్తారంటూ ఖాదర్‌బాషాకు చెప్పారు. అయినా వగరూరు కార్యదర్శి ఇవ్వాలంటూ తిరుగుతున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగా బాధితుడు సర్టిఫికెట్ మంజూరుకు రూ.10 వేలు డిమాండ్ చేస్తున్నారంటూ డిజిటల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శిపై ఎంపీడీఓ నూర్జహాన్‌కు ఫిర్యాదు చేశాడు. శుక్రవారం బాధితుడు రోడ్డుపై వెళ్తుండగా పంచాయతీ కార్యదర్శి బాధితుడిని పిలిచి సర్టిఫికెట్ మంజూరుకు నిన్ను ఎవరు రూ.10 వేలు లంచం అడిగారంటూ నిలదీశాడు. మీరే అడిగారంటూ బాధితుడు చెప్పడంతో కోపంతో బాధితుడిని దూషించడంతో బాధితుడు సైతం కార్యదర్శిని దూషించడంతో పబ్లిక్‌లో ప్రజలు చూస్తున్నారన్న

విచక్షణ మరిచిపోయి ఒకరికొకరు చొక్కాలు పట్టుకుని పిడిగుద్దులు గుద్దుకున్నారు. ప్రజలు గమనించి ఇద్దరిని విడిపించారు. బాధితుడిపై చర్యలు తీసుకోవాలంటూ పంచాయతీ కార్యదర్శి మంత్రాలయం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మంత్రాలయం పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని దశరథ్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా ఇద్దరి మధ్య గొడవ జరిగిన మాట వాస్తవమేనన్నారు. అయితే డెత్ సర్టిఫికెట్ మంజూరుకు తాను ఎటువంటి డబ్బులు డిమాండ్ చేయలేదన్నారు.

కార్మికుల శ్రమతో నగరానికి ప్రత్యేక గుర్తింపు

: నగరపాలక కమిషనర్ పి విశ్వనాథ్

కర్నూలు మున్సిపల్, జనవరి 9, ప్రభాతవార్తః

పారిశుద్ధ్య కార్మికుల అంకితభావం, నిరంతర శ్రమ వల్లనే నగరానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం కల్లూరు, ముజఫర్‌నగర్, బళ్లారి చౌరస్తా, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్ ముజఫర్ నగర్ వద్ద కార్మికులతో కాసేపు మాట్లాడారు. పారిశుద్ధ్య పనుల్లో ఎదురవుతున్న సమస్యలు ప్రజల సహకారం వేతనాల అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్మికులు సూచించిన అంశాలను విన్న కమిషనర్ వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్మికులకు సంబంధించిన వేతనాలు సకాలంలో అందేలా తమ పరిధిలోని ప్రక్రియలను సమయానికి పూర్తి చేస్తున్నామని తెలిపారు. అవసరమైన పనిముట్లు ఇప్పటికే పంపిణి చేశామని మిగిలిన వాటిని త్వరలో అందజేస్తామని చెప్పారు. అయిల్, సోప్ వంటి హైజిన్ కిట్లు ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయని ప్రక్రియ పూర్తి అయిన వెంటనే వాటిని పంపిణి చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తు యాక్సిస్ బ్యాంకులతో కలిసి ప్రత్యేక భీమా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కమిషనర్ వివరించారు. ఈభీమా సౌకర్యాలు పొందేందుకు కార్మికులందరు యాక్సిస్ బ్యాంకు ద్వారా వేతనాలు పొందేవిధంగా ప్రక్రియ పూర్తిచేసుకోవాలని సూచించారు. కార్మికుల సంక్షేమానికి నగరపాలక సంస్థ తొలిప్రాధాన్యత ఇస్తు ందని స్పష్టం చేశారు.

పేద విద్యార్థులను అన్నివిధాలుగా ఆదుకుంటాం

– ఎన్ఎండి ఫయాజ్

నంద్యాల, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధిః

నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్‌బిసి కాలనీలో ఉన్న పరివర్తన హెల్ప్ సెంటర్ విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అండగా నిలిచారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, స్కూల్ బ్యాగులు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో ఈ సాయం అందించినట్లు తెలిపారు. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయ